

# ముసలి నవ్వు వెనక పడుచు కథ

పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి

అరగంట ఆలస్యంగా వస్తానని ముందే ఆఫీసరు దగ్గర అనుమతి తీసుకోవడం వల్ల రోజూలా కాకుండా కాస్త తాపీగా నుంచున్నాడు కిశోర్ బస్‌స్టాప్ దగ్గర. పీక్ అవర్ రష్ తగ్గిపోవడంతో షెల్టర్‌లో తను కాక ఒకళ్లిద్దరు కంటే లేరు. చేతి కర్ర మీద గడ్డం ఆన్చుకుని కునికిపాట్లు పడుతున్న ఓ ముసిలాయనా, వానిటీ బాగ్‌ని శ్రీకృష్ణుని చేతిలో చక్రంలా విలాసంగా తిప్పుతూ నిర్లక్ష్యమో, పరధ్యానమో అంతుచిక్కకుండా అదో రకం వయ్యారంతో నిలబడి అటెటో చూస్తున్న ఓ యౌవనాంగి. ఇద్దరే ఉన్నారు తను కాక.

అవునూ, ఈ మోహనాంగి నిన్న ఇదే బస్‌స్టాప్‌లో తను ఎక్కిన బస్సు ఎక్కిందేమో, ఏమో ఏమిటీ! ఎక్కింది. నిన్నే కాదు. రెండు మూడు రోజుల నుంచి తను దిగిన స్టాప్‌లో కూడా దిగుతోంది. ఆఫీసు కంగారులో తను పట్టించుకోలేదు కాని, కచ్చితంగా అదే జరుగుతోంది. ఈ స్టాప్‌లో ఎక్కడం, ఆ స్టాప్‌లో దిగడం - పైగా అదే బస్సు. మరి ఆ బస్సులో వెళ్లిపోలే దేం ఇవాళ? తనలాగే అరగంట ఆలస్యంగా వస్తా నని ఆఫీసులో పర్మిషన్ పెట్టిందేమో, ఏమో!

ఏడిసినట్టుంది. అన లా అమ్మాయి ఉద్యోగం చేస్తోందని గ్యారంటీ ఏమిటి? చదువుకుంటూ ఉండొచ్చు కదా! అవును, వయస్సు చూసినా, వయ్యారం చూసినా ఇంకా కాలేజీ విద్యార్థినిలాగే ఉంది. ఉద్యోగిని అయితే ఇంకొంచెం నిలబాటూ, నెమ్మదితనమూ ఉంటాయి. ఉద్యోగంలో చేదు అనుభవాలు ఎదురవుతాయి కదా! ఇంకా

అలాంటి డక్కామొక్కీ లేం తిన్నట్లు లేదు. కచ్చితంగా కాలేజీ విద్యార్థినే! ఏం చదువుతోంది చెప్మా!

"ఒరేయ్ కిశోర్! నీ కేమైనా బుద్ధి ఉందా? ఆ అమ్మాయి ఏం చదివితే నీ కేంరా? అసలు చదవకపోతే నీ కేం? పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి బుద్ధిగా నిలబడు! అవతల సిటీ బస్సు వచ్చే వేళయింది. అక్కరలేని ఆలోచనల్లో పడి కొట్టుకుపోయావంటే బస్సు మిస్సు కాగలవు. ఈ మిస్ కోసం అది మిస్ అయ్యా వంటే ఆఫీసరు తల అంటేస్తాడు జాగ్రత్త!" మనస్సులో ఓ మొట్టికాయ మొట్టుకుని మంచి పిల్లాడిలా దిక్కులు చూడకుండా నిలబడ్డాడు కిశోర్.

కిశోర్ స్వతహాగా మంచివాడే. కాని అతని మనస్సూ, అంతకంటే అతని వయసూ అంత మంచివి కావు. అందుకే ఎన్ని చీవాట్లు పెడుతున్నా లెక్క చేయకుండా, అవి అతన్ని ఆ అమ్మాయి కేసి చూడమంటున్నాయి. అక్కడికీ చూపుల్ని బరబరా లాక్కొచ్చి తన దగ్గరున్న స్తంభానికి కట్టేస్తున్నాడు. కాని అవి గొలుసులు తెంపుకుని మళ్లీ మళ్లీ ఆ అమ్మాయి కేసి పరుగెత్తుతున్నాయి.

అవి పోవడం, తను లాక్కుని రావడం - మళ్లీ అవి పోవడం - నానా అవస్థా పడుతున్నాడు.

తన అవస్థ గమనించినట్లున్నాడు కునికిపాట్లు పడుతున్నట్లు కూర్చున్న ముసలాడు. గట్టి పిండమే. మూసి ఉన్న కళ్లతో ఎలా చూశాడు చెప్మా? ఓ చిరునవ్వు నవ్వాడు. అమ్మ ముసిలాడోయ్! ఏం నవ్వు నవ్వావురోయ్!

కిశోర్ తడబడ్డాడు.

అలా తడబడుతూనే మళ్లీ ఆ అమ్మాయి కేసి చూశాడు. ఆ ముగ్ధ సుకుమారి ఇటు చూడటమే లేదు. ఈ ముసిలాడి బదులు ఆ అమ్మాయి చూడకూడదూ తన కేసి? ఓ చిరునవ్వు విసరకూడదా? ఊహుఁ! తన జాతకంలో ఇవాళ ముసలి చూపులే రాసి ఉన్నాయేమో! పడుచు చూపులూ, పడుచు నవ్వుల్లూ లేవేమో!

గట్టిగా, వేడిగా, నీరసంగా నిట్టూర్చాడు కిశోర్.

నిట్టూర్పుకు జవాబుగా బస్సు హారన్ వినిపించింది. దాంతో చూపులూ, నవ్వులూ, ఊహలూ, నిట్టూర్పులూ - అన్నీ మూట కట్టేసి ఆగుతున్న బస్సు డోర్ దగ్గరకు పరుగెత్తాడు.

"ఏవయ్యోయ్! ఏమి టా చూపులూ, పరధ్యానమూను! ఎక్కడి కెళ్లాలి? టికెట్ తీసుకో!" అన్న కండక్టరు అరుపుతో ఈ లోకంలోకి వచ్చాడు కిశోర్. అంతవరకూ ఆ అమ్మాయి ఏ సీటులో కూర్చుందో, సీటు దొరక్క నిలుచుందేమో! అస లింతకీ బస్సు ఎక్కిందో, లేదో అని బస్సంతా తెగ వెతకసాగాడు కళ్లతో.

తన ముందు సీట్లో కూర్చున్న ఇందాకటి ముసిలాడు కిసుక్కున నవ్వి తన కేసి చూశాడు. వాడిని చంపేద్దామన్నంత కోపం వచ్చింది కిశోర్‌కి.

మళ్లీ కండక్టరు అరిచాడు - "వినిపిస్తోందా? టికెట్ తీసుకో!" అని.

ఈమారు కిశోర్ స్తిమితపడి, దర్జాగా ముఖం పెట్టి, "పాస్!" అన్నాడు.

కండక్టరు నమ్మలేదు. "ఏదీ, పాస్ చూపించు!" అన్నాడు.

కిశోర్‌కి అవమానం అయింది. "ఏం, నమ్మకం లేదా?" అన్నాడు గట్టిగా. అతని కంఠంలో తీవ్రతకి బస్సులో జనం అంతా అతనికేసి చూశారు.

అందరితోబాటూ, నాలుగు సీట్లు అవతల ఉన్న ఆ అమ్మాయి కూడా చూసింది తల వెనక్కి తిప్పి.

పారిజాతాల వర్షం కురిసింది.

ఆ చూపుల జల్లుకి పులకించిపోయి, యాంత్రికంగా కండక్టరుకి పాస్ చూపించిన సంగతీ, తిరిగి జేబులో పెట్టుకున్న సంగతీ జ్ఞాపకం లేకపోయింది కిశోర్‌కి.

అతనికి జ్ఞాపకం ఉన్నదల్లా ఆ కోల మొఖం -

కళ్ల అందాల్ని కనపడకుండా దాచేసిన నల్ల గాగుల్స్ -

పొడుగ్గా కొనదేలిన ముక్కు.

చిన్న నోరు, నవ్వని పెదిమలూ, ఆ పెదిమల మీద చిరునవ్వు.

ఆ గాగుల్స్ వెనకాల ఉన్న కళ్ల అందాలు కూడా కనిపిస్తే?

కండక్టరు అరుపుతో అతని జ్ఞాపకాల దారం తెగింది.

తను దిగవలసిన స్టాప్!

బస్సు దిగి, గబగబా అడుగులు వేసుకుంటూ పోతున్న కిశోర్‌ని, "మిస్టర్!" అని ఎవరో పిలిచారు. వెనక్కి తిరిగి చూస్తే, ఆ ముసిలాడు! రెండు అంగల్లో వచ్చి కలుసుకుని - "ఇందాక బస్సులో మీరు కూర్చున్న చోట ఈ పాస్ పడి ఉంది. జేబులో పెట్టుకోబోయి పరధ్యానంలో ..." అంటూ నవ్వాడు.

ఆ నవ్వులో ఎంత పరిహాసం!

ఎంత వెక్కిరింపు!

కోపం వచ్చినా థాంక్స్ చెప్పక తప్పలేదు కిశోర్‌కి. ముసిలాయనకు థాంక్స్ చెబుతూనే రోడ్డుకి అటువైపు చూశాడు.

రోడ్డు క్రాస్ చేస్తూ ఆ అమ్మాయి -

అదే విలాసం.

నడకలో అదే వయ్యారం!

కిశోర్ గుండెల్లో జల్లు మన్న పులకింత!

ఇది జరిగి దాదాపు పదిపదిహేను రోజులైంది. ఈ పదిపదిహేను రోజుల్లోనూ ఆ అయస్కాంతం పిల్ల ఒకటి రెండుసార్లు కంటె ఎక్కువ కనిపించలేదు. కనిపించినా ఎలాగని? తటిల్లత లా, ఇలా మెరిసి అలా మాయమైపోవడం. గట్టిగా పరకాయించి చూడడానికే వీలు చిక్కడంలేదు. ఓసారి బస్‌స్టాండ్‌లో మరోసారి బట్టల కొట్లో - కనిపించిన ఆ రెండు మూడు సార్లూ తను ఆబగా ఆమెకేసి చూడటమే కాని, ఆమె కళ్లు తిప్పి తనవైపు చూడలేదు. కాని, చూస్తోందేమో! శరీరంలో విడదీయరాని భాగంగా ఆ నల్ల గాగుల్స్ ఒకటీ - ఎటు చూస్తోందో తెలుసుకోడానికి వీల్లేకుండా.

ఆమెను కలుసుకోవాలనీ, మాట్లాడాలనీ, పరిచయం పెంచుకోవాలనీ - అన్నీ అన్నీ కలిసి వస్తే అర్ధాంగిగా చేసుకోవాలనీ - ఏవేవో ఆశలూ, ఆలోచనలూ, ఊహలూ - ఏ పని మీదా ధ్యాస ఉండటంలేదు. ఏం చేద్దామన్నా తోచడంలేదు. భోజనం, నిద్ర, నరేసరి! అసలు వాటి ధ్యాసే పోయింది. రాత్రి పగలూ, ఇరవై నాలుగు గంటలూ

[తరువాయి 73వ పేజీలో]



## ఆగస్టు 15పై
## ఆరుద్ర గీతాలు కొన్ని...

"మూలపడి విరిగిన చరఖా
గాంధీజీ పేరు అనే బురఖా
ధరించి వచ్చిన ఈ తారీఖు
మా చెత్త నిషా చేసే అరఖు!"

"పట్టనడి సముద్రం హంగరు
ఎత్తరేం జీవితం లంగరు
ఎలా వుందో పీపుల్స్ పల్సు
ఏ నాయకుడికయ్యా తెల్సు!"

"గరుత్మంతుళ్లు తెచ్చిన అమృతం
దక్కింది అనుకోడం అనృతం
దర్బలు నాకేరు మన ఏలికలు
అందుకే ఈ నాలుకలు చీలికలు!"

"కరి మింగింది వెలగపండు
కాదు కాదంటే పోనిండు
మన స్వతంత్రం మేడిపండు
మన దరిద్రం రాచపుండు!"

[ఆగస్టు 12, 1949 తెలుగు స్వతంత్ర వారపత్రికలో ప్రచురింపబడ్డ ఆరుద్ర గీతాలలో కొన్ని ఇవి. 1949 నాటికీ, నేటికీ పరిస్థితులు ఏమైనా మారాయా? ఎన్నికల సంరంభాలు వస్తున్నాయి. ఈ స్వతంత్ర్యానికి అర్థ మేమిటో చదువరులే గ్రహింతురుగాక!]

బి. ఆర్. మూర్తి [మచిలీపట్నం]

['ముసలి నవ్వు కథ' 39వ పేజీ తరువాయి]

అమ్మాయి ధ్యాసే! ఒడ్డున వడ్డ చేవలా ఉంది ోర్ వరిస్థితి.

ఓ రోజు తను మామూలుగా నిలబడే స్టాండ్‌లో, వక్కనే ఎత్తుగా ఉన్న రాడ్ మీద ఓ లు పెట్టి, రెండో కాలు నేలమీద ఆన్చి బేలెన్స్ రిగా లేని స్థితిలో నుంచుని ఇటూ అటూ క్కులు చూస్తున్నాడు కిశోర్ - ఆ అమ్మాయి క్కడైనా కనిపిస్తుందేమోనని.

ముద్దుగుమ్మ కనిపించలేదు కాని ముసిలాడు నిపించాడు. కనిపించడంలోనూ ఎలాగని? ామూలు ఎగతాళి నవ్వు నవ్వుతూ. ఆ నవ్వు ాసేనరికి నరికిపారెయ్యా లనిపించింది కిశోర్‌కి. రికేసేవాడే, నమిలి మింగేసేవాడే కాని ఇంతలో ముసిలాడు నోరు విప్పి, "బాబూ! ఎవరి కోసం తుకుతున్నావు?" అని అడిగాడు.

కిశోర్‌కి ఒళ్లు మండిపోయింది. అతనికి మాధానం చెప్పకుండా రుకుందామనుకున్నాడు. కాని అప్రయత్నంగా తని నోరు అనేసింది - "అబ్బే! ఎవరికోసమూ ్దండీ! ఒక స్నేహితు డీ బస్‌స్టాప్‌లో లుస్తానంటేనూ ...!" మాట నాన్చేశాడు.

"స్నేహితుడంటే ...? అహఁ! మ రేం లేదు. ఈ ోజుల్లో మగాళ్లకి ఆడ స్నేహితులూ, ఆడాళ్లకి మగ స్నేహితులూ ఉంటున్నారు. అందుకనీ ... " ఈ ాట అటూ కొంటెగా చూశాడు ముసిలాడు శోర్‌కేసి.

కిశోర్ ఉలిక్కివడ్డాడు.


పి డెక్కడో దేవాంతకుడిలా ఉన్నాడు.

వీడికి మనస్సులు చదివే శక్తి ఉందా ఏమిటీ? ొంవదీసి!

ముసిలాడు కొంచెం దగ్గరగా వచ్చి, "ఆ అమ్మాయి కోనమేనా?" అంటూ అడిగాడు వహస్యంగా.

ఒళ్లో బాంబు పేలినట్లు జడుసుకున్నాడు ిశోర్. కాని అంతలోనే స్తిమితవడి, సీరియస్‌గా ముహం పెట్టి, "ఏ అమ్మాయి అని మీ ఉద్దేశం?" అ నడిగాడు కోపంగా.

"నా ఉద్దేశం అలా ఉంచు. ముందు నీ ఉద్దేశం చెప్పు. ఆ అమ్మాయి నచ్చిందా నీకు? పెళ్లి ేసుకుంటావా?"




ఓరి వీడి చొరవ మండా! వే డేదో ఆ పిల్లకి గార్డియన్ అయినట్టూ, కాళ్లు కడిగి కన్యాదానం చేయబోతున్నట్లూ మాట్లాడుతున్నాడు.

వీడి కేమైనా పిచ్చా? లేక, నన్ను వెర్రాడి కింద జమకట్టి మాట్లాడుతున్నాడా?

కిశోర్ కాస్త తీక్షణంగా ముసిలాడి కేసి చూశాడు.

అతను కించిత్తయినా తొట్రు వడకుండా, "చెప్పు, మొహమాట వడకు? నాతో చెప్తే ...

ఆపైన ముసిలాడి మాటలు తీరిగ్గా కూర్చుని వినడానికి కిశోర్‌కి ఖాళీ లేదు. సిటీ బస్సు వచ్చేసింది. గబగబా అటు వరుగెత్తాడు. ముసిలాడు ఆ బస్సు ఎక్కడు కాబోలు! పెడ్డులో స్తిమితంగా కూర్చుని సిటీబస్సు ఎక్కుతున్న కిశోర్‌కి వినిపించేలా వెనక నుంచి అన్నాడు - "ఇప్పుడు కాకపోయినా, తర్వాత స్తిమితంగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాకైనా చెప్పు, తొందర లేదు!"

ఆ తర్వాత వారం వది రోజులు దాకా కిశోర్ బుర్రలో ఆ ముసిలాడు అన్న మాటలే గిరగిరా తిరగసాగాయి.

'ఏమో, తెలిసినవాడో, వక్కింటివాడో! సాయం చేస్తానంటున్నాడు. కా దని కాలదన్నుకోవడం ఎందుకు? త నేమైనా ఆ పిల్లనీ, ఆ పిల్ల తల్లిదండ్రుల్నీ డైరెక్ట్‌గా అడగగలడా? అయినా వ్యవహారాలకీ, వివాహాలకీ మధ్యవర్తు లుండాలంటారు. ఇత నో మధ్యవర్తి. అవుతుందా వని అవుతుంది ఇతని వల్ల. కాదూ మరో మార్గం అప్పుడే ఆలోచించవచ్చు.'

ఇలా నిర్ణయించుకుని ఓ వారమల్లా ఆ ముసిలాడి కోసం గాలించాడు కిశోర్. తస్సదియ్యా! అవసరం అనేసరికి ఆ ముసిలాడు కనిపించడం మానేశాడు.

ఓ రోజు మునిమాపువేళ తను పార్కుకి వెళ్తే అక్కడికి దగ్గరలో ఓ బెంచీ మీద రెండు మోకాళ్ల మధ్యా తల పెట్టి ఆలోచిస్తూన్న ముసిలాడు కనిపించాడు కిశోర్‌కి. పెన్నిధి దొరికినట్లయింది. వెంటనే వెళ్లి వలకరించాడు. ఆమాటా ఈ మాటా చెప్పి, చివరికి ఆ అమ్మాయి ప్రస్తావన ఎత్తాడు.

ముసిలాడు విషాదంగా తల ఎత్తి చూసి ఊరుకున్నాడు. నమాధానం చెప్పలేదు.

కిశోర్ గాబరా వడ్డాడు.

"ఏమండీ, మాట్లాడ రేం? ఆ అమ్మాయి ..."

"ఆ అమ్మాయి వరిస్థితి ఏం చెప్పమంటావు, నాయనా!" అన్నాడు ముసిలాడు డగ్గుత్తికతో.

"ఏం, ఏమయింది? జబ్బు చేసిందా? ఎలా ఉంది?"

"జబ్బు కాదు నాయినా! డబ్బు. డబ్బున్న ఓ పిల్లాణ్ని పెళ్లి చేసుకోబోతోంది."

"ఆఁ!"

"నరిగ్గా చెప్పాలంటే ఆమె కాదు. అతడు. అతను పెళ్లి చేసుకుంటున్నాడు ఆ అమ్మాయిని."

"అంటే ?"

"అంటే ఆ అమ్మాయికి ఇష్టం లేదు ఈ పెళ్లి. కాని ఏం లాభం? ముహూర్తం రేపే!"

"రేపేనా?"


"అవును."

"తప్పించే ఉపాయం లేదా?"

"ఉంది. నువ్వు నే చెప్పినట్లు చేస్తానంటే."

"చెప్పండి."

"రేపు తెల్లారకుండా ఆ అమ్మా...



# పాటను మోస్తూ నా జెండా!

దేశమంటే ఇళ్లను చుట్టుకున్న రహదారుల దూర మనేవాడికీ
దేశమంటే అస్తిత్వం సమాధులైన బస్తీల గుంపనుకొనేవాడికీ
జెండా ఓ రంగుల తమాషా కావచ్చు -
ప్రతిరోజూ మధ్యాహ్నం రక్తములో స్నానం చేసేవాడికి
మట్టిలో నుంచి పైర్లను వెతికేవాడికీ ఈ జెండా ఓ సూర్యోదయం!

ఎన్ని ఉదయాలు ప్రభవించినాక అయింది ఒక చరిత్ర
ఎన్ని గోడలు కూలితే అయిందొక శిఖరం!
నేను స్వేచ్ఛను ఏడాదుల అంకెలతో కాదు
ఎన్ని పిడికిళ్లు బిగిశాయని లెక్కిస్తా -
ఎన్ని కేలండర్లని కాదు నా కొలత ఎన్ని
మిలియన్ల స్వప్న ఫలాలని!

పుస్తకాల సంచులూ ఆటబొమ్మలూ మోసే ఒక శిశువు నడుగు
జెండా ఎందుకు గర్జించిందో చెప్తాడు
చలి కొనల్లో ఫిరంగులు మోస్తున్న సిపాయి నడుగు
ఏ పాట కోసం జెండా ఎదురు చూస్తుందో చెప్తాడు
- నదులూ సంద్రాలూ, అడవులూ ఒంటరి మైదానాలూ
ఏ పాట తీరం కోసం శతాబ్దాలై ప్రవహిస్తున్నాయో
లైబ్రరీలూ కార్ఖానాలూ ఏ పాట కోసం తమ మెదళ్లని ఉరితీస్తున్నాయో -

పాటంటే అక్షర విన్యాసం కాదు
జెండా అంటే వృద్ధాప్యం మీద కప్పిన కాశ్మీరు శాలువా కాదు!
విను -
ఎగురుతున్న అగ్ని పర్వతం నా జెండా!
ఎదుగుతున్న నాగరకత నా జెండా!

ఏ.ఎస్.ఆర్. అవధాని

# బాల్యగీతిక

ఒక పాట వింటే చాలు మస్త హృదయ ఫలకాలు
ఐద్దలుకొట్టుకుంటూ వచ్చి ఎదుట నిలుస్తుంది బాల్యం
పాటలో మాటల అర్థాలు వెతుకుతూ కొట్టుకుపోతాను గతంలోకి
స్వరాల తీరాల వెంట -
హృదయం నెమరువేసుకుంటుంది తన ప్రశాంత స్పందనల్ని
జ్ఞాపకాల యవనికలోంచి తొంగి చూచే వెన్నెల శిల్పాళ్లో -
నాలో నాకు నీడ నిచ్చే గున్నమావి బాల్యం
సితార్, సరోద్, సారంగి అనే త్రిలోకాలు
నాలోకే ప్రవహిస్తూ ఉంటాయి త్రికాలాలూ -
స్మృతుల కూడలి నుంచి వినిపించే
నిశ్శల సముద్ర గీతిక బాల్యం -
స్వరలతా తీలికల్లో ఊపుతుంది నన్ను
గాలి పొరకు నీలి తెరకు మధ్య
సర్వేంద్రియాల్ని నిలబెడుతుంది ఒక్క ఆకర్షణ బిందువు మీద
తీరని అవసరాలు ముద్దాయిని చేసి రాతి మూర్తుల ముందు
నిలబెడితే దాహం తీర్చే కొండవాగుల్లాంటి పాటలు
విడుదల చేసి తీసుకుపోతాయి పొంగి పొర్లుతూ ఉండే
జ్యోత్స్నా కలశంలోకి బాల్యంలోకి -
చెట్ల నీడల్లోంచి పిలిచే చికిలి పిట్టల పిలిపి పాటలు
ప్రాణం పోస్తుంటాయి ప్రాణవాయువుల్లో -
నాకు తెలుసు నాకూ పాటకూ మధ్య నాకూ మృత్యువుకు
మధ్య దూరం ఒక్క హృదయ స్పందన ...
మళ్లీ స్వరాల ద్వారాలు తెరిచి ఆహ్వానిస్తుంది మరో బాల్యం -

సాత్యకి

వేణుగోపాలస్వామి ఆలయానికి తీసుకువస్తాను. నువ్వు అన్ని ఏర్పాట్లతోనూ సిద్ధంగా ఉండు. సూర్యోదయం కాకుండా అదే ముహూర్తానికి ఆ అమ్మాయి మెడలో తాళి కట్టేద్దుగాని!"

కిశోర్ ఉలిక్కిపడ్డాడు. ఇంత కంగారుగానా? స్తిమితంగా ఆలోచించకుండా, అమ్మకీ, నాన్నకీ తెలియపరచకుండా, వాళ్లు రాకుండా హడావుడిగా పెళ్లాడేయడమా?

"కొంచెం టైము ఇవ్వండి" అన్నాడు కిశోర్.

"టైమా? అయితే ఆ అమ్మాయి నీకు దక్కదు. వెళ్లు, నాయనా! వెళ్లు. నువ్వు ఆ పిల్లని చేసుకోవాలనుకుంటున్నావు. ఆ పిల్లకి నిన్ను చేసుకోవాలని ఉంది. కాని ఏం లాభం? విధి వక్రిస్తోంది. సరే, కానీయ్!"

"అలా అనకండి! సరే కానియ్యండి. మీరు చెప్పినట్టే అన్ని ఏర్పాట్లతోనూ నేను సిద్ధంగా ఉంటాను ఆలయంలో."


ఆత్రుత, ఆనందం, సంతోషం, సంతృప్తి, సాధించామనే గర్వం - అమ్మా నాన్నా ఏమంటారో అనే భయం!

ఇలా రకరకాల మానసిక స్థితుల మధ్య పెళ్లి చే...సి, వెంటనే తల్లిదండ్రులకి నమస్కరించి జరిగింది చెప్పి, వాళ్ల ఆశీర్వచనం పొందడానికి భార్యని తీసుకుని వాళ్ల ఊరు వెళ్లాడు కిశోర్.

జరిగిం దంతా విని, కొత్త కోడలిని తేరిపార చూసి, ఒకటి రెండు ప్రశ్న లడిగి, "హత్తెరీ!" అంటూ తాడిఎత్తున లేచారు కిశోర్ తల్లి, తండ్రీను.

కిశోర్‌కి అర్థం కాక, "ఏమిటీ, ఏమైందీ?" అన్నాడు.

"ఏమైందేమిటి? నీ మొహం అయింది. మనకి భంగపాటయింది. ఏడాది క్రితం ఈ పిల్లని



చూడటాని కని పెళ్లి చూపులకు వెళ్లాం. ఇం... పెళ్లి చూపులు కాకుండా కట్నాలూ, లాంఛనాల కబుర్లు వచ్చి ఆడవాళ్ల మధ్య మాటా మాటా పెరి... చివరికి పిల్లను చూడకుండా వచ్చేశాం" అన్నా... కిశోర్ తండ్రి.

"అవును. అది తునిలో జరిగింది. నిజమే... ఏడాది క్రితం -" జ్ఞాపకం తెచ్చుకుంటూ అన్నా... కిశోర్ - "తర్వాత ఆ పిల్ల తాత తుని వ... సంగతంతా తెలుసుకుని ఆ పిల్లాడికే ... మనవరాలి నిచ్చి పెళ్లి చేస్తాను కాణీ కట్నం లేకుండా అంటూ ప్రగల్భాలు పలికాడట మ... చుట్టాల దగ్గర" అంది కిశోర్ తల్లి.

"ప్రతిజ్ఞ కూడా చేశాట్టగా!" అన్నాడు కిశోర్.

"చేశాడు.".

'ఇవ్వు దది నెరవేర్చుకున్నాడు త... మనవరాలిని నీ కిచ్చి కాణీ కట్నం లేకుండా నిన... బుట్టలో వేసుకుని" - తండ్రి రంకెలు వేస్తూంటే...

"అమ్మ ముసిలాడేయ్!" అనుకున్నాడు.

కిశోర్‌కి ముసిలాడి చిరునవ్వు ఉండుం... జ్ఞాపకం రాసాగింది.